సాక్షి పెద్దపల్లి

బుధవారం । 23 । ఏప్రిల్ । 2025



వెంకన్నకు గరుడవాహన సేవ

పెద్దపల్లిరూరల్: స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం కన్నులపండువగా జరిగింది. గరుడవాహన సేవలో శ్రీవల్లి సేవాసంస్థ సభ్యులు సేవలు అందించారు.



ఎల్లమ్మకు బోనం మొక్కులు

కాల్వశ్రీరాంపూర్: గంగారంలో మంగళవారం గౌడకులస్తుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాలు ఘనంగా జరుపుకున్నారు. తొలుత బోనాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

గరిష్టం/కనిష్టం
44.1/33.9

వాతావరణం

ఆకాశం నిర్మలంగా ఉంటుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఎండగా, ఉక్కపోతగా, అసౌకర్యంగా ఉంటుంది.

న్యూస్‌రీల్

పర్యావరణాన్ని పరిరక్షించాలి



విద్యార్థినికి బహుమతి అందిస్తున్న జిల్లా సైన్స్ అధికారి రవినందన్‌రావు

పాలకుర్తి(రామగుండం): పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి రవినందన్‌రావు సూచించారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా కన్నాల జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, డ్రాయింగ్, నినాదాలు తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. హెచ్ఎంలు కమలాకర్‌రావు, అంజనీదేవి, ఉపాధ్యాయులు విఠల్, శ్రీనివాస్, రాజయ్య, జ్యోతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు నివారణకు కృషిచేయాలి



మాట్లాడుతున్న ప్రతినిధులు

కమాన్‌పూర్(మంథని): కుష్ఠు నివారణకు వైద్యసిబ్బంది కృషి చేయాలని కుష్ఠు నివారణ మిషన్ రాష్ట్ర బృందం సూచించింది. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతీఇంటికి వెళ్లి కుష్ఠు లక్షణాలు ఉంటే ప్రాథమిక దశలో ఎండీఈ మాత్రలు వాడితే వ్యాధిని నిర్మూలించవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు సంపత్, వెంకటేశ్వరచారి, సకలరెడ్డి, డీఎంహెచ్‌వో అన్నప్రసన్న కుమారి, సుధాకర్‌రెడ్డి, దేవశ్రీ, రమేశ్, పీహెచ్‌సీ వైద్యాధికారి సల్మాబేగం పాల్గొన్నారు.

మెరుగుపడింది

- గతేడాదితో పోల్చితే కాస్త పెరిగిన ఉత్తీర్ణ శాతం
- ఈసారి కూడా అగ్రస్థానంలో నిలిచిన బాలికలు
- ఫస్టియర్‌లో 62.45 .. సెకండియర్‌లో 70.03 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఇంటర్‌లో బాలుర వెనుకంజ



సాక్షి, పెద్దపల్లి/సుల్తానాబాద్ : ఇంటర్ ఫలితాల్లో జిల్లాస్థానం ఈసారి కాస్త మెరుగుపడింది. గతేడాదితో పోల్చితే ఉత్తీర్ణత శాతం పెరిగింది. గతేడాది ఫస్టియర్, సెకండియర్ ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా 31వ స్థానంలో నిలవగా, తాజా ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో జిల్లా 11వ స్థానం, ఫస్ట్‌ఇయర్‌లో 12వ స్థానం సాధించి ఫలితాలు మెరుగుపర్చుకుంది. ప్రథమ సంవత్సరంలో 62.45శాతం, ద్వితీయ సంవత్సరంలో 70.03 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ కాలేజీల్లో మంథని బాలికల కళాశాల విద్యార్థిని శ్రీజ ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 470 మార్కులకు 465 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారు. సెకండియర్ ఎంపీసీ గ్రూప్‌లో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థి నవీన్‌కుమార్ 980 మార్కులతో, గోదావరిఖని జూనియర్ కాలేజీకి చెందిన కె.స్ఫూర్తి హెచ్‌ఈసీలో 978 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానం సాధించారు. రాఘవాపూర్ మైనార్టీ రెసిడెన్షియల్ బాలిక జూనియర్ కాలేజీ విద్యార్థి నల్ల హర్షిత బైపీసీలో 991 మార్కులు సాధించి ఔరా అనిపించింది.

సత్తా చాటిన బాలికలు..

ఎప్పటిలాగే ఇంటర్ ఫలితాల్లో బాలురుపై బాలికలు ఈసారి కూడా పైచేయి సాధించారు. ఫస్ట్, సెకండ్ ఇయర్స్‌లో కలిపి 4,487 మంది బాలికలకు గాను 75.66 శాతంతో 3,395 మంది విద్యార్థినులు పాసయ్యారు. 3,137 మంది బాలురు పరీక్ష రాయగా 52.72 శాతంతో 1,654 మంది ఉత్తీర్ణులయ్యారు.

వొకేషనల్ ఫలితాలు ఇలా..

వొకేషనల్ సెకండియర్‌లో 918మందికి 700మంది 76.25శాతంతో ఉత్తీర్ణులయ్యారు. వొకేషనల్ ప్రైవేట్‌లో 168 మందికి 91 మంది 54.17శాతంతో పాసయ్యారు. ప్రైవేట్‌లో సెకండియర్‌లో 751 మందికి 278 మంది(37.02)శాతం పాసయ్యారు. ఫస్ట్ ఇయర్ వొకేషనల్‌లో 1,069మందికి 650 మంది ఉత్తీర్ణులై 60.80 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు.

ప్రభుత్వ కళాశాలల సత్తా..

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులు ఫలితాల్లో సత్తా చాటారు. జిల్లాలో మొత్తం 14 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ఫస్టియర్ విద్యార్థులు 95.38శాతంతో కమాన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ అగ్రస్థానంలో ఉండగా ఆఖరున 15.79 శాతంతో ధర్మారం ప్రభుత్వ కాలేజీ ఉంది. సెకండియర్ ఫలితాల్లో రామగుండం 88.1శాతంతో టాపర్‌గా నిలవగా, 33.1శాతంతో గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజీ వెనుకబడింది. అలాగే వొకేషనల్ కోర్సుల్లో ఫస్టియర్‌లో రామగుండం కాలేజీ విద్యార్థులు 85.19శాతంతో టాపర్‌గా నిలవగా, 40.29శాతంతో పెద్దపల్లి కాలేజీ చివరన ఉంది. అలాగే సెకండియర్‌లో రామగుండం ప్రభుత్వ కాలేజీ 96శాతం ఉత్తీర్ణత సాధించగా ధర్మారం 55.2శాతం సాధించింది.

బాలురు, బాలికల వారీగా ఫలితాలు	సంవత్సరం	విద్యార్థులు	హాజరు	ఉత్తీర్ణత	శాతం
	ఫస్ట్‌ఇయర్	బాలురు	1,558	759	48.72
	ఫస్ట్‌ఇయర్	బాలికలు	2,269	1,631	71.88
	సెకండ్ ఇయర్	బాలురు	1,579	895	56.68
	సెకండ్ ఇయర్	బాలికలు	2,218	1,764	79.53

గతేడాది, ఈయేడాది ఫలితాలు ఇలా	2024				2025			
సంవత్సరం	హాజరు	ఉత్తీర్ణత	శాతం	స్థానం	హాజరు	ఉత్తీర్ణత	శాతం	స్థానం
ఫస్ట్ ఇయర్	4,120	1,908	46.31	31	3,827	2,390	62.45	12
సెకండ్ ఇయర్	4,007	2,377	59.32	31	3,797	2,659	70.03	11

ఫలితాల్లో 'స్ఫూర్తి'



తల్లిదండ్రులతో స్ఫూర్తి

గోదావరిఖనిటౌన్: స్థానిక విఠల్‌నగర్‌కు చెందిన కన్నాపురం స్ఫూర్తి ఇంటర్ హెచ్‌ఈసీలో 978 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో స్ఫూర్తి ఇంటర్మీడియెట్ చదివింది. ఆమె తండ్రి నాగేందర్.. స్థానిక గౌతమినగర్‌లోని ఓ రైస్ మిల్లులో గుమస్తాగా పనిచేస్తున్నారు. తల్లి లావణ్య గృహిణి. వీరికి ఇద్దరు కూతుళ్లు కాగా చిన్నకూతురు స్ఫూర్తి చదువులో ప్రతిభ కనబరుస్తూ వస్తోంది. ఐదు నుంచి పదో తరగతి వరకు స్థానిక సప్తగిరికాలనీ మహాత్మాజ్యోతిబా పూలే గురుకులంలో చదివింది. పదో తరగతిలో 9.2 జీపీఏ సాధించింది. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 493 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ఇప్పుడు సెకండియర్‌లలో ప్రతిభ చాటింది. ఐఏఎస్ కావడమే తన లక్ష్యమని స్ఫూర్తి తెలిపింది. తనది పేద కుటుంబమని, తన పైచదువులకు ప్రభత్వం ప్రోత్సాహం అందించాలని విద్యార్థిని కోరింది.

డాక్టర్ కావాలనేదే లక్ష్యం



నల్ల హర్షిత

రామగిరి(మంథని): పన్నూర్ గ్రామానికి చెందిన నల్ల హర్షిత ఇంటర్ బైపీసీలో 991 మార్కులు సాధించింది. నల్ల రజిత – శ్రీనివాస్ దంపతుల పెద్ద కూతురు హర్షిత.. రాఘవాపూర్ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ చదివింది. ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులు రావడం సంతోషంగా ఉందని, డాక్టర్ కావాలన్నదే తన లక్ష్యమని హర్షిత తెలిపింది. మంచి విద్యాబోధన అందుబాటులో ఉండటంతో తనకు కలిసి వచ్చిందని పేర్కొంది. తన తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిదని, భవిష్యత్‌లో మరింత కష్టపడి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకుని వస్తానని తెలిపింది.

న్యూస్‌రీల్

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య


శశిరేఖ(ఫైల్)

పాలకుర్తి(రామగుండం): ఇంటర్మీడియెట్‌లో ఫెయిల్ అయ్యాననే మనస్తాపంతో ఘనశ్యాందాస్‌నగర్(జీడీనగర్)కు చెందిన సాపల్ల శశిరేఖ (17) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. మంగళవారం వెలువడిన ఫలితాల్లో కామర్స్ సబ్జెక్టులో ఫెయిల్ కావడంతో బాలిక ఈ అఘాయిత్యానికి ఒడిగట్టింది. గంగమ్మ– ఎల్లయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, ఒకకుమార్తె ఉన్నారు. ఒక కొడుకు బాసర ట్రిపుల్ ఐటీలో చదువుతుండగా, మరొక కుమారుడు నేవీలో ఉద్యోగ శిక్షణ పొందుతున్నాడు. అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు అర్ధంతరంగా తనువు చాలించడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై స్వామి తెలిపారు.

కార్మికుల విధులు బహిష్కరణ

ఫెర్టిలైజర్‌సిటీ(రామగుండం): ఆర్ఎఫ్‌సీఎల్ కాంట్రాక్టు కార్మికులు మంగళవారం విధులు బహిష్కరించారు. ఆర్ఎఫ్‌సీఎల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. యూనియన్ నాయకుడు అంబటి నరేశ్ మాట్లాడుతూ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. యాజమాన్యం వేతనాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నాయకులు, కార్మికులు రత్నం శ్రీనివాస్, కొమురన్న, అఫ్జల్, తన్నీరు నరేశ్, రవి, శ్రీనివాస్, రమేశ్, ప్రకాశ్, మహేందర్, సతీశ్ పాల్గొన్నారు.

24లోగా దరఖాస్తు చేసుకోండి

పెద్దపల్లిరూరల్: జిల్లా, మండలస్థాయి రిసోర్స్ పర్సన్‌గా పనిచేసేందుకు అర్హతగల ఉపాధ్యాయులు ఈనెల 24లోగా దరఖాస్తు చేసుకోవాలని డీఈవో మాధవి తెలిపారు. గెజిటెడ్ హెచ్ఎం, ప్రిన్సిపాల్, టీజీటీ, పీజీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్లు, సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులు అర్హులన్నారు. వివరాలకు జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ పీఎం షేక్‌ను సంప్రదించాలని డీఈవో కోరారు.

కారు ఢీకొని యువకుడి మృతి

తిమ్మాపూర్: కొత్తపల్లి శివారులో కారు ఢీకొని ఒకరు మృతి చెందారు. ఎస్సై వివేక్ కథనం ప్రకారం.. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్‌కు చెందిన దొప్ప సంతోష్ కుమార్(32) హైదరాబాద్ మేడ్చల్ జిల్లాలో మొక్కజొన్న కంకులు విక్రయించి తిరిగి వెళ్లే క్రమంలో కొత్తపల్లి వద్ద వాహనాన్ని నిలిపాడు. అనంతరం నీరు తాగుతూ మరో వ్యక్తికోసం వేచి చూస్తూనే క్రమంలో హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వస్తున్న కారు అదుపుతప్పి ఢీకొనడంతో సంతోష్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

పైప్‌లైన్ లీకేజీ పనుల పరిశీలన

ఎలిగేడు(పెద్దపల్లి): వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని డీఎల్పీవో వేణుగోపాల్ సూచించారు. మండల కేంద్రంలో ఆయన మంగళవారం ఆకస్మికంగా పర్యటించారు. తాగునీటి పైపులైన్ లీకేజీ పనులు పరిశీలించారు. ఎస్సీకాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఎంపీవో కిరణ్, పంచాయతీ కార్యదర్శి అంజలి ఉన్నారు.

రేపు వాహనాలకు వేలం

గోదావరిఖని: వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు రామగుండం ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ఈనెల 24న వేలం నిర్వహిస్తామని ఎక్సైజ్ సీఐ మంగమ్మ తెలిపారు. ఆసక్తి గలవారు ఆదేరోజు ఉదయం 9 గంటలకు రామగుండం ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించాలని సీఐ కోరారు.

పకడ్బందీగా తొలిమెట్టు

• కలెక్టర్ కోయ శ్రీహర్ష


డీఈవోను సన్మానిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష


మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లిరూరల్: ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు రూపొందించిన తొలిమెట్టును పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో మాధవితోపాటు ఉపాధ్యాయులను ఆయన సత్కరించి సర్టిఫికెట్లు అందించారు. అకడమిక్ అధికారి షేక్‌తో పాటు ఎంఈవోలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన సేవలు..

జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో క్లిష్ట పరిస్థితుల్లోని పేషెంట్లకు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేసిన వైద్యాధికారులను కలెక్టర్ శ్రీహర్ష అభినందించారు. 92 ఏళ్ల వీరారెడ్డికి తుంటి ఎముక విరగడంతో ఈనెల12న అడ్మిట్ చేశారు. అతడి ఆరోగ్యపరిస్థితులను కుటుంబీకులకు వివరించి మంగళవారం వైద్యబృందం విజయవంతంగా శస్త్రచికిత్స చేసిందని కలెక్టర్ అన్నారు. సుల్తానాబాద్‌కు చెందిన ఆసియా తబస్సుంకు శస్త్రచికిత్స చేసిన సూపరింటెండెంట్ శ్రీధర్‌తోపాటు వైద్యులను కలెక్టర్ అభినందించారు.

ఎల్ఆర్ఎస్‌కు ఇదే ఆఖరుగడువు..

ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం 25శాతం రాయితీని వర్తింపజేస్తూ ఈనెలాఖరు వరకు గడువు పెంచిందని, ఇదే ఆఖరు గడువుగా ప్రజలకు తెలిసేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పలు అంశాలపై కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు. కలెక్టర్ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్లు వేణు, అరుణశ్రీ, ఆర్డీవో గంగయ్య పాల్గొన్నారు.

భూభారతితో 'సాదాబైనామా'కు పరిష్కారం

కమాన్‌పూర్/రామగిరి(మంథని): భూభారతి ఆర్వోఆర్ చట్టం ద్వారా పెండింగ్ సాదాబైనామా దరఖాస్తులు పరిష్కారమవుతాయని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. కమాన్‌పూర్ మండలం నాగారం రైతువేదిక, రామగిరి మండలం సెంటినరీకాలనీ కమ్యూనిటీహాల్‌లో మంగళవారం భూభారతిపై నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడారు. రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రతీ గ్రామంలో గ్రామపరిపాలన అధికారిని ప్రభుత్వం నియమిస్తుందని తెలిపారు. ఆధార్ మాదిరిగా భూధార్ సంఖ్య కేటాయించడంతో ఆక్రమణలకు తావుండదని అన్నారు. ఈ చట్టం ప్రకారం భూ సమస్యలపై అప్పీల్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఆర్డీవో, కలెక్టర్, భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. అప్పీల్ వ్యవస్థ ఇచ్చిన తీర్పుపై సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టుకు వెళ్లవచ్చని, దరఖాస్తుదారులకు ఉచిత న్యాయ సలహాలను ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ వివరించారు. అదనపు కలెక్టర్ వేణు, మంథని ఆర్డీవో సురేశ్, తహసీల్దార్లు వాసంతి, సుమన్, ఎంపీడీవోలు లలిత, శైలజారాణి, డిప్యూటీ తహసీల్దార్ మానస, పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

సకాలంలో ధాన్యం డబ్బులు చెల్లించాలి

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించాలని కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. కల్వచర్ల, నవాబ్‌పేట, బేగంపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

కేంద్రం నుంచి రాయితీ అందుతోందా?

• జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ ఆరా


అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రాంచందర్

పెద్దపల్లిరూరల్: మత్స్యకార సొసైటీల ద్వారా రుణాలు పొందారా.. కేంద్రప్రభుత్వం నుంచి సబ్సిడీ అందుతోందా? అని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ ఆరా తీశారు. దళిత సొసైటీల్లో సభ్యులుగా ఉన్నామే తప్ప రాయితీ గురించి తెలియదని సభ్యులు బదులిచ్చారు. రాయితీపై ఎందుకు అవగాహన కల్పించలేదని అధికారులపై ఆయన తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ సారథ్యంలోని ప్రభుత్వం దళితులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రోత్సాహం అందిస్తూ, అనేక పథకాలను అమలు చేస్తోందని రాంచందర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా అందిస్తున్న పథకాలు, రాయితీలపై దళిత సొసైటీల సభ్యులకు జిల్లా కేంద్రంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రాంచందర్ మాట్లాడుతూ, రాయితీ పథకాలను సభ్యులకు ఎందుకు అందించలేకపోతున్నారని అధికారులను నిలదీశారు. జిల్లాలో ఆరు సొసైటీలు ఉన్నాయని జిల్లా మత్స్యశాఖ అధికారి నరేశ్ తెలిపారు. సబ్సిడీ కోసం వారు దరఖాస్తు చేసుకోలేదని చెప్పడంతో ఆగ్రహించిన వడ్డేపల్లి.. వారికి అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం చేశారని, ఇకనుంచి ఇలా చేయొద్దని హెచ్చరించారు. దళితులకే కాకుండా అర్హులైనవారికీ పథకాల ఫలాలు అందేలా చూడాలని చెప్పారు. మత్స్యశాఖ ఈడీ నెహ్రూ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ దీపాసుమన్, జిల్లా అధికారి నరేశ్‌కుమార్ నాయుడు ఉన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిలారపు పర్వతాలు, గనెబోయిన రాజేందర్ తదితరులు రాంచందర్‌ను సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, సురేందర్, దళిత సంఘాల నాయకులు బాపయ్య, కుక్క అశోక్, తిరుపతి, నరేందర్, కైలాసం పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు అండగా ఉంటా


పారిశుధ్య కార్మికులతో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ తదితరులు

• రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

జ్యోతినగర్(రామగుండం): పారిశుధ్య కార్మికులకు ఇల్లు నిర్మించే బాధ్యత తనదేనని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. ఎన్టీపీసీలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు మంగళవారం దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవని కొనియాడారు. అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

గోదావరిఖని: మున్సిపల్ చౌరస్తాలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ చలివేంద్రం ప్రారంభించారు.

అన్నదాతకు కాంగ్రెస్ అండ

రామగుండం: కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతకు అండగా ఉంటోందని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ అన్నారు. అంతర్గాం మండలం పెద్దంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. మహేశ్, తిరుపతిగౌడ్, హన్మాన్‌రెడ్డి, రాజలింగం, కుమార్‌గౌడ్, రవీందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు అవార్డు


అవార్డు తీసుకుంటున్న హెచ్‌ఎం సమ్మయ్య

కాల్వశ్రీరాంపూర్(పెద్దపల్లి): ఊశన్నపల్లె ప్రభుత్వ పాఠశాల ఎఫ్ఎల్ఎన్ చాంపియన్ స్కూల్ అవార్డు లభించింది. హెచ్ఎం సమ్మయ్య, ఉపాధ్యాయుడు సురేశ్‌కుమార్‌కు డీఈవో మాధవి మంగళవారం చాంపియన్ స్కూల్ అవార్డు అందజేశారు. చతుర్విధ ప్రక్రియలతో ఆంగ్లభాషలో బోధన చేయడంతో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచినందున 2024–25 విద్యా సంవత్సరానికి ఈ అవార్డుకు ఎంపికైంది. ఎంఈవో మహేశ్‌కుమార్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సునీత, స్కూల్ కాంప్లెక్స్ చైర్‌పర్సన్ స్వరూప, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

కమాన్‌పూర్(మంథని): ముల్కలపల్లి, రాజాపూర్, గొల్లపల్లె, నాగారం ప్రభుత్వ పాఠశాలలు ఎఫ్ఎల్ఎన్ చాంపియన్లుగా ఎంపికయ్యాయి. దీంతో డీఈవో చాంపియన్ అవార్డును హెచ్ఎంలకు అందజేశారు. ఎంఈవో విజయ్‌కుమార్ ఉన్నారు.

'గురుకులం'లో వందశాతం ఉత్తీర్ణత


విద్యార్థులతో ప్రిన్సిపాల్ చంద్రమోహన్

సుల్తానాబాద్‌రూరల్(పెద్దపల్లి): దుబ్బపల్లిలోని మైనార్టీ గురుకుల కళాశాల(బాలురు)లో వందశాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో కలిపి మొత్తం 100మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందరూ పాసైనట్లు ప్రిన్సిపాల్ చంద్రమోహన్ తెలిపారు. ఈటీ ప్రథమ సంవత్సరంలో చరణ్‌తేజ(993/1000), ఎంఎల్‌టీ మొదటి సంవత్సరంలో మహమ్మద్ రెహమాన్ (493/500) రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. అలాగే ఎంఎల్‌టీ ద్వితీయ సంవత్సరంలో వెంకటేశ్ (976/1000), ఈటీ మొదటి సంవత్సరంలో గణేశ్(489/500) మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ చంద్రమోహన్, అధ్యాపకులు అభినందించారు.

జవాబుదారీగా పనిచేస్తున్నా

• ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్


వరి పైరును పరిశీలిస్తున్న విప్ లక్ష్మణ్ కుమార్

ధర్మారం/జూలపల్లి: సేవే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబుదారీగా పనిచేస్తున్నానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. జూలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ధర్మారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మేడారం రిజర్వాయర్ నుంచి లింక్ కెనాల్ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్‌కు బిల్లులు మంజూరు చేయకపోవడంతో మధ్యలోనే పనులు వదిలేసి వెళ్లారని, రిజర్వాయర్ కోసం నామమాత్రపు ధరతో రైతుల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు సేకరించిందని, కేసీఆర్ హరీశ్‌రావు, కేటీఆర్ ఇక్కడి నీటిని తమ ప్రాంతాలకు తరలించుకుపోయారని, అయినా, మాజీమంత్రి పట్టించుకోలేని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రూ.10 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. త్వరలోనే ధర్మారంలో ఐటీఐ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం పూర్తిచేసి చివరి ఆయకట్టుకూ సాగునీరు అందిస్తామన్నారు. కలెక్టర్ ప్రత్యేక నిధుల నుంచి విడుదలైన రూ.3కోట్లు వెచ్చించి డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మిస్తామని విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తమ ప్రభుత్వ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. అంతకుముందు జూలపల్లి మండలంలో నీళ్లు అందక ఎండిన వరి పంటను విప్ పరిశీలించారు. పెద్దాపూర్ శ్రీయోగానంద శ్రీలక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్నారు. ఖిలావనపర్తి శ్రీలక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల ప్రచార పోస్టర్ ఆవిష్కరించారు. నాయకులు లావుడ్య రూప్లానాయక్, అరిగే లింగయ్య, పోల్‌దాసరి సంతోష్, యశోద అజయ్, గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, సోగాల తిరుపతి, రవీందర్‌రెడ్డి, బొల్లి స్వామి, కొత్త నర్సింహం, కాడే సూర్యనారాయణ, దేవి జనార్దన్, ఓరం చిరంజీవి, అష్ష, ఎల్లయ్య, పసునూటి శ్రీనివాస్, దండె వెంకటేశం పాల్గొన్నారు.

'హలో.. నేను ఎస్ఈని మాట్లాడుతున్న'

పెద్దపల్లిరూరల్: 'హలో.. కమర్షియల్ విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేశారు.. కనెక్షన్ ఇచ్చారా?' అని ధర్మారం మండలం ఖిలావనపర్తికి చెందిన నరేశ్‌కు ఫోన్‌చేసి ఆరా తీశారు ట్రాన్స్‌కో ఎస్ఈ మాధవరావు. నేను ఇల్లు కట్టుకుంటున్న.. దానికోసమే కనెక్షన్ తీసుకున్నానని నరేశ్ బదులిచ్చారు. 'హలో నేను కరెంట్ డిపార్ట్‌మెంట్ నుంచి ఎస్ఈని మాట్లాడుతున్న.. మీరు వ్యవసాయ పంపుసెట్ కనెక్షన్ కావాలన్నరు.. మా అధికారులు ఇచ్చారా? ఏమైనా ఇబ్బంది పెట్టారా?' అని పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన రైతు మల్లయ్యను ఎస్ఈ అడిగారు. కనెక్షన్ ఇచ్చారని, ఇబ్బందులు ఎదురుకాలేదని రైతు బదులిచ్చారు.

.. ఇలా విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో ట్రాన్స్‌కో ఎస్ఈ మాధవరావు మంగళవారం నేరుగా ఫోన్ చేసి ఆరా తీశారు. విద్యుత్ కనెక్షన్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే కనెక్షన్ ఇచ్చేవిషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించి అధికారులు మంజూరు చేస్తారని అన్నారు. సిబ్బందికి లంచం ఇవ్వొద్దని, కనెక్షన్ ఇచ్చేందుకు ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టినా, లంచం కావాలని డిమాండ్ చేసినా తమ దృష్టికి తేవాలని కోరారు.

రూ.7వేలకు చేరిన పత్తి

పెద్దపల్లిరూరల్: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో మంగళవారం పత్తి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.7,208 ధర పలికింది.

నేడు ఎమ్మెల్సీ కవిత పర్యటన

గోదావరిఖని: ఎమ్మెల్సీ, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత బుధవారం కోల్‌బెల్ట్‌లో పర్యటించనున్నారు. సాయంత్రం 4గంటలకు జిల్లా కేంద్రానికి చేరుకుని మీడియాతో మాట్లాడనున్నారు. సాయంత్రం 5గంటలకు గోదావరిఖనిలోని రేణుకా ఎల్లమ్మ కల్యాణవేడుకల్లో పాల్గొంటారు. సాయంత్రం 5.30 గంటలకు టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో ముఖ్య శ్రేణులతో సమావేశమవుతారు.

'ఎస్ఆర్' ప్రభంజనం

తిమ్మాపూర్: ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్ జిల్లాలోని ఎస్ఆర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ సెకండియర్‌లో ఎంపీసీలో 45 మంది 990 మార్కులకుపైగా సాధించారు. బైపీసీలో నలుగురు 990కిపైగా మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో 63 మంది 465 మార్కులకుపైగా సాధించారు. బైపీసీలో 435 మార్కులకుపైన సాధించి ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఎంపీసీ సెకండియర్‌లో కాసర్ల భవాని, అబ్దుల్ రయాన్ 994 మార్కులు, సింధూజ 993 మార్కులు సాధించగా, 992 మార్కులు 16మంది సాధించారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో బి.సహస్ర 993మార్కులు, కదిరి స్ఫూర్తి, కొత్తపల్లి జాహ్నవి 992మార్కులు, నాదే పూజిత 991మార్కులు సాధించారు. ఎంపీసీ ఫస్టియర్‌లో బండి ప్రతిష్ఠ, మండలోజి వైశాలిని 468 మార్కులు, ఏడుగురు 467 మార్కులు సాధించారు. బైపీసీ ఫస్టియర్‌లో హజామా హఫీస్ 436 మార్కులు, దాడి శివాని, కీర్తన, వాసవి 435మార్కులు సాధించారు. వీరిని జోనల్ ఇన్‌చార్జి తిరుపతి, విద్యాసంస్థలు చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, డీజీఎం వాసుదేవరెడ్డి అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఇన్‌చార్జి నేదురి తిరుపతి



కొత్తపల్లి: ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి సత్తాచాటిన విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి


ట్రినిటి కళాశాల టాపర్స్‌తో విద్యాసంస్థల అధినేత మనోహర్‌రెడ్డి

'ట్రినిటి' జయకేతనం

సప్తగిరికాలనీ(కరీంనగర్): ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్‌లోని ట్రినిటి విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. ఫస్టియర్ ఎంపీసీలో జి.మధురిమ 468 మార్కులు, సిరివైష్ణవ్య, ఉమాదేవి, వికాశ సాహి, శశాంక, లహరిక, అనూష, వైష్ణవి, అర్చన, వైష్ణవి, హారిక, శ్రీవర్ష, శ్రీజ, రిషిక, శరణ్య, ఫబిత ఐనాయత్, రశ్మిత, నేహ, నిఖిత 467మార్కులు సాధించారు. 48మంది 466 మార్కులు, 67 మంది 465 మార్కులు సాధించారు. బైపీసీలో పి.సహస్ర, ఎల్.హేమనందిని 438 మార్కులు, 16మంది 436 మార్కులు, 21మంది 435మార్కులు సాధించారు. సీఈసీలో వైష్ణవి 494మార్కులు, రాహుల్, దీపిక 490 మార్కులు, ఎంఈసీలో భువన విజయ్ 479, శ్రావణి 467మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో వి.రశ్మిత 995 మార్కులు, అజయ్, హితేష్, బాలాజీ, సంధ్య, ప్రణతి, సాయిసంహిత 994 మార్కులు, 13మంది 993, 21మంది 992, 27మంది 991మార్కులు సాధించారు. బైపీసీలో డి.జ్యోత్స్న 996, మహతి, పల్లవి 994మార్కులు, నలుగురు 993, ఏడుగురు 992మార్కులు, 12 మంది 991 మార్కులు సాధించారు. సీఈసీలో శృతి 981, ఎంఈసీలో రిషిక 980మార్కులు సాధించారు. వీరిని విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి అభినందించారు.


శ్రీచైతన్య టాపర్స్‌తో కళాశాల కరస్పాండెంట్ రమేశ్‌రెడ్డి

'శ్రీ చైతన్య' విజయఢంకా

సప్తగిరికాలనీ(కరీంనగర్): ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్‌లోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. సెకండియర్ ఎంపీసీలో ఆర్.వైష్ణవి 993, లాస్విక 992, జి.శ్రీనిత్య, పి.భరత్‌రెడ్డి, అకిరానందన్ 991 మార్కులు సాధించారు. బైపీసీలో అభ్యుదయ 994, ఎస్.భార్గవి 992, పి.స్ఫూర్తిశ్రీ, బి.రోహిత్ 990 మార్కులు సాధించారు. సీఈసీలో మధుమిత 961, ఎంఈసీలో ఎం.భానుప్రకాశ్ 951 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో ఎ.లక్ష్మీహాసిని 468, జి.శ్రీహిత, పి.హాసినిరావు, ఎం.సాత్విక, జి.శ్రీనిధి, కె.మైత్రి 467 మార్కులు సాధించారు. 466పైగా మార్కులు 22మంది, 465 పైగా మార్కులు 14 మంది సాధించారు. బైపీసీలో ఇ.అఖిల, ఔష సినివాసన్ 437, ఎస్.విఘ్న, వి.లహరి, ఆర్.అక్షయశ్రీ, సీహెచ్.కార్తీక్ 436 మార్కులు, ఎంఈసీలో ఎల్.కమలేశ్ 474, సూర మనీష 470, సీఈసీలో హరిణి 492, కె.అంజలి 491 మార్కులు సాధించారు. వీరిని విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేశ్‌రెడ్డి సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్ మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు మల్లారెడ్డి, రాధాకృష్ణ, మోహన్ రావు, ఏజీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న రెసోనెన్స్ చైర్మన్ డాక్టర్ అంజిరెడ్డి

సత్తాచాటిన 'రెసోనెన్స్' విద్యార్థులు

కరీంనగర్/కొత్తపల్లి(కరీంనగర్): కరీంనగర్‌లోని కోట ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలోని రెసోనెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించారని కళాశాల చైర్మన్ డి.అంజిరెడ్డి తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు. ఎంపీసీలో టి.భావన, జి.సాయి అక్షిత్, కె.సహనశ్రీ, యూ.అహన్య, ఎస్.శ్రీఅక్షిత, పి.సంజన 467/470 మార్కులు, కె.కీర్తన, ఎం.అక్షయ, కె.అక్షయవర్ధన్, బి.సహశ్రీ, టి.విజయవర్ధన్, ఎం.నివ్యరెడ్డి, కె.సాత్విక్, సిహెచ్ హాస్యరెడ్డి 466/470 మార్కులు, ఏడుగురు 465, 10 మంది 464 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో ఎం.శ్రీష 436, బి.సాయి త్రిపుర 435, వై.వంశిక, ఎం.సంజనా నాయక్, ఎం.తేజస్వినిలు432 మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో ఎం.శ్రీనిత, ఎస్.శృతిలు 987/1000 మార్కులతో పాటు ఆరుగురు 980 ఆపై మార్కులు సాధించినట్లు తెలిపారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఎస్వీజేసీ కళాశాల యాజమాన్యం

'ఎస్వీజేసీ' విజయదుందుబి

కరీంనగర్: ఇంటర్ ఫలితాల్లో ఎస్వీజేసీ విద్యార్థులు విజయదుందుబి మోగించారు. ఫస్టియర్‌లో ఎంపీసీలో సీహెచ్ రాజశేఖర్‌రెడ్డి 468, బి.వెన్నెల 466, బి.శ్రీనిత్య 466, బి.హరిణి 465, ఎన్.అరుణ్‌తేజ 464, కె.సహస్ర 463, ఎస్‌కే.తమన్నా 463, జె.సునీల్ 462, పి.సంజన 462, ఏ.హర్షవర్ధన్ 462 మార్కులు సాధించారు. బైపీసీలో పి.సహస్ర 437, డి.శివకుమార్ 437, డి.శ్రీనిధి యాదవ్ 435, ఎం.స్పందన 434, అనికేత్ మిశ్రా 434,శ్రీవల్లి 432, బి.రుచిత 431, ఎస్.నిహారిక 430 మార్కులు సాధించారు. సెకండియర్ బైపీసీలో పి.లిఖిత 992, ఎం.స్ఫూర్తి 992, ఎస్.రిషిక 991, టి.లిఖిత గౌడ్ 989, ఆర్.మేఘన 988, కె.కార్తీక్ 988, ఎస్.లావణ్య 987, ఎం.త్రినిజ 987, ఎస్.రక్షిత 987 మార్కులు సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఊట్కూరి మహిపాల్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాంతాల రాంరెడ్డి, వెంకట వరప్రసాద్, డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.